# RAF SECTOR

## NEWS CLIP

21/06/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Andhra Jyothi (TS)**

» సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దు

» ప్రజల కోసమే పోలీస్

ట్రైనీ ఎస్సై గాజుల మానస

# ప్రజా రక్షణే ధ్యేయం

**అయిజ టౌన్, జూన్ 20:** ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా వారు సురక్షిత జీవనం గడిపేందుకు అహర్నిశలు కృషి చేయడమే పోలీసుల ధ్యేయమని ట్రైనింగ్ ఎస్ఐ గాజుల మానస అన్నారు. బెటాలియన్ కమాండెంట్ భరత్‌బాబు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు ఆయుధాలతో ప్రధానరోడ్లపై ర్యాలీ గురువారం నిర్వహించారు. పెట్రోల్ బంక్ ప్రధాన కూడలిలో ప్రజలతో సమావేశమై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీహార్, గుజరాత్ నుంచి ఆకతాయిలు వచ్చారని పిల్లలను కిడ్నాప్‌లు, మనుషులను చంపుతూ అరాచకాలు చేస్తున్నారని సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్‌బుక్‌లలో వచ్చే పోస్టులను ప్రజలు నమ్మవద్దని చెప్పారు. తప్పుడు పోస్టులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరిపై అనుమానమువచ్చిన



పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్

పోలీసులకు ఫోనుచేయాలని సూచించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని వారి రక్షణకే 99వ బెటాలియన్ ఆర్ఏఎఫ్ సిబ్బంది 70 మంది మండలానికి వచ్చారని చెప్పారు. పట్టణంలో పోలీసు గస్తీ పెంచామని తెలిపారు. కమాండో ఇన్‌స్పెక్టర్ కేకే వజ్రా, పోలీసులు, ఆర్ఏఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

Flag march during Fam - ex duty conducted by 99 bn at distt. Jogulamba gadwai (TS)

**Sakshi (TS)**

# ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



**మానవపాడులో కవాతు నిర్వహిస్తున్న ఆర్‌ఏఎఫ్**

**మానవపాడు (అలంపూర్):** మండల కేంద్రంలో బుధవారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్‌ఏఎఫ్) ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ గురుస్వామి మాట్లాడుతూ పోలీసులు, ప్రజలకు సత్సంబంధాలు నెలకొని స్నేహపూర్వక వాతావరణం కల్పించేందుకు ఈ కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు కలిగే ఇబ్బందులు, సమస్యలను నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. మూఢ నమ్మకాలు, వాట్సాప్‌లో వస్తున్న వదంతులను నమ్మొద్దన్నారు. వదంతులను పోస్టు చేసే వారు, ఆ గ్రూపు అడ్మిన్‌పై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**రాజోళి (అలంపూర్):** మండల కేంద్రంలో బుధవారం ఆర్‌ఏఎఫ్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ముత్యాల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల (అలంపూర్):** మండల కేంద్రంలో బుధవారం ఆర్‌ఏఎఫ్ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అనంతరం ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు చేరుకుని కేసుల నమోదు, పరిష్కారం, చట్టాలపై ఏఎస్‌ఐలు తులసీరాం, ఈశ్వరయ్యలను అడిగి తెలుసుకున్నారు.



**ఇటిక్యాలలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్**



**రాజోళిలో పోలీసు బలగాల కవాతు**

Flag march during Fam - ex duty conducted by 99 bn at distt. Jogulamba gadwai (TS)

# Photos of Deployment/ Fam-Ex /Adopted Village By RAF











**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**